నిజం మా నైజం..!

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 12 సంచిక: 88 శుక్రవారం, 23 ఆగస్టు 2024 పేజీలు - 6 వెల : 3/-




# ఔటర్ రింగ్‌రోడ్డ కిరువైపులా పట్టణ ప్రాంతాలుగా అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబు..!



ఔటర్ రింగ్ రోడ్ ఇరువైపులా మున్సిపాలిటీలకు ఆనుకుని గ్రామ పంచాయతీలన్నిటిని పట్టణ ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రీజనల్ రింగ్ రోడ్ లోపల ఉన్న ప్రాంతాలను తెలంగాణా కోర్ అర్బన్ రీజియన్‌గా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. సిటీ, శివారు మున్సిపాలిటీల నుంచి రీజనల్ రింగ్ రోడ్ లోపల ఉన్న 23 గ్రామ పంచాయతీల విలీనం, పునర్వవస్థీకరణపై మార్గదర్శకాలు రూపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీకి మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్‌గా ఉన్నారు. ఈ నేపథ్యంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన క్యాబినెట్ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి క్యాబ్‌నెట్ సబ్ కమిటీ సభ్యులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఒవైసీ, గూడెం మహిపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రకాశ్ గౌడ్, రాష్ట్ర పట్టణాభి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీలను పునర్వవస్థీకరించడం వల్ల గ్రామీణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పారిశ్రామిక క్లస్టర్లు వస్తాయని, మౌలిక వసతుల పరంగా పూర్తి స్థాయిలో అభివృద్ధి జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డుల మధ్య లింక్ రహదారులు నిర్మిస్తామని చెప్పారు. దీని వల్ల కనెక్టివిటీ పెరిగి గ్రామాల రూపురేఖలు మారిపోతాయని తెలిపారు.

# సమస్యకు పరిష్కారం యుద్ధభూమి కాదు: ప్రధాని



పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం(ఆగస్ట్ 22) సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా పోలాండ్‌తో సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. భారత్, పోలాండ్ మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. రెండు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బుధవారం పోలాండ్ చేరుకున్నారు. పోలాండ్ పర్యటన తర్వాత ప్రధాని మోదీ ఉక్రెయిన్ రాజధాని కీవ్‌ను సందర్శించనున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఉదయం పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇరువురు నేతల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునే మార్గాలపై కూడా చర్చించారు. చర్చలకు ముందు ప్రధాని మోదీని ఛాన్సలరీలో లాంఛనంగా స్వాగతించారు. పోలాండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ అయ్యారు. పోలాండ్ ప్రధాని టస్క్‌తో వేదికను పంచుకున్న ప్రధాని మోదీ, ఘన స్వాగతం, స్నేహపూర్వక చర్చలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. 45 ఏళ్ల తర్వాత భారత ప్రధాని ఈ పర్యటన చేశారు. భారత్ %-% పోలాండ్ మధ్య సంబంధాలు ఇప్పుడు మెరుగుపడుతున్నాయి. ఈ ఏడాది రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాల 70వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ సందర్భంగా సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నాన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం సమయంలో పోలాండ్ సహకారం గురించి ప్రస్తావిస్తూ, 2022 సంవత్సరంలో ఉక్రెయిన్ సంక్షోభం సమయంలో అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను సురక్షితంగా తరలించడానికి పోలాండ్ చూపిన దాతృత్వాన్ని భారతదేశం ఎప్పటికీ మరచిపోలేమని ప్రధాని మోదీ అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచంలోనే పోలాండ్ అగ్రగామిగా ఉందని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ వరల్డ్‌లో చేరడానికి పోలిష్ కంపెనీలకు దరఖాస్తు చేస్తామని మోదీ తెలిపారు. పోలాండ్‌తో బలమైన సంబంధాలపై, అంతర్జాతీయ వేదికపై కూడా భారతదేశం %-% పోలాండ్ సన్నిహిత సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలలో సంస్కరణలు అవసరం అని రెండు దేశాల ప్రధానులు అంగీకరించారు.ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో కొనసాగుతున్న సంఘర్షణ గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు, ఏదైనా సంక్షోభంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం మొత్తం మానవాళికి అతిపెద్ద సవాలుగా మారిందని మోదీ అన్నారు. శాంతి, స్థిరత్వం ముందస్తు పునరుద్ధరణ కోసం చర్చలకు, దౌత్యానికి మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఇందుకోసం భారత్ తన మిత్ర దేశాలతో పాటు అన్ని విధాలా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ సంక్షోభం, పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణపై ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని మోదీ, ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం మనందరికీ తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు. యుద్ధభూమిలో ఏ సమస్యకూ పరిష్కారం లభించదని భారత్ దృఢంగా విశ్వసిస్తోందన్నారు మోదీ.

## సుప్రీంకోర్టు విజ్ఞప్తితో..

# 11 రోజుల సమ్మెను విరమించిన ఎయిమ్స్ వైద్యులు



న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు విజ్ఞప్తితో 11 రోజుల సమ్మెను ఎయిమ్స్ వైద్యులు విరమించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాసేవా స్ఫూర్తితో డాక్టర్ల సమ్మెను విరమించినట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్డీఏ) పేర్కొంది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనను విడుదల చేసింది. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై దారుణ హత్యాచారానికి నిరసనగా ఎయిమ్స్ వైద్యులు సమ్మెబాట పట్టారు. అయితే ఈ కేసుపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో డాక్టర్లు సమ్మె విరమించి విధుల్లో చేరాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్ గురువారం అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో 11 రోజుల సమ్మెను విరమిస్తున్నట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్‌డీఏ) తెలిపింది. కోర్టు చర్యను అభినందిస్తున్నామని, కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉండాలని నిర్ణయించినట్లు పేర్కొంది. పేషెంట్ కేర్ తమ మొదటి ప్రాధాన్యత అని వెల్లడించింది. కాగా, ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ సంఘటన, దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సిబ్బంది భద్రతకు సంబంధించిన విస్తృత సమస్యను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టుకు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది. సుప్రీంకోర్టు అప్పీల్ మేరకు దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాసేవా స్ఫూర్తితో 11 రోజుల సమ్మెను విరమించుకోవాలని నిర్ణయించినట్లు ప్రకటనలో పేర్కొంది.

# గ్రూప్ 2 అభ్యర్థులకు అలర్ట్.. ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల



తెలంగాణలోని గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను టీజీపీఎస్సీ గురువారం విడుదల చేసింది. డిసెంబర్ 15, 16వ తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. పేపర్ 1( జనరల్ స్టడీస్ %ఓ% జనరల్ ఎబిలిటీస్) పరీక్షను డిసెంబర్ 15వ తేదీ మొదటి సెషన్‌లో, పేపర్ 2 ( హిస్టరీ, పాలిటీ, సొసైటీ) పరీక్షను రెండో సెషన్‌లో నిర్వహించనున్నారు. పేపర్ 3 (ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్) పరీక్షను 16వ తేదీ మొదటి సెషన్‌లో, పేపర్ 4 ( తెలంగాణ ఉద్యమం మరియు రాష్ట్ర అవతరణ) రెండో సెషన్‌లో నిర్వహించనున్నారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, రెండో సెషన్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు.

# రాష్ట్రంలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు.. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్!



రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇవాళ ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఉరములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం నాడు నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. శనివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# ఉప్పల్ భగాయత్ లో వాకర్స్ కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి:కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, ఆగస్టు 22( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో వాకర్స్ కోసం ఓపెన్ జిమ్మును ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఉప్పల్ భగాయత్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆహ్వానం మేరకు గురువారం రజిత రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి లు హెచ్ఎండీఏ లే అవుట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వాకర్స్ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డి దృష్టికి పలు విషయాలను తీసుకొచ్చారు. లే అవుట్ లో వాకర్స్ కోసం ఓపెన్ జిమ్మును ఏర్పాటు చేయాలని కోరారు. దీంతోపాటు స్థల పరిరక్షణ కోసం కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాకర్స్ ప్రతినిధుల వినతి పై పరమేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఓపెన్ జిమ్ ఏర్పాటుతో పాటు పరిరక్షణ కోసం కూడా కావాల్సిన చర్యలను చేపట్టనున్నట్టుగా తెలిపారు. కార్యక్రమంలో ఈ. ఈ. నాగేందర్ ,కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ,వాకిటి బుచ్చి రెడ్డి ,మేకల రంగా రెడ్డి ,బజారు పాండు ,ఈగ సంతోష్ ముదిరాజ్ ,దుబ్బ వెంకట్ రెడ్డి ,దేవి రెడ్డి ,డిరవీందర్, శ్రీశైలం ,విద్యాసాగర్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి ,ఫకీర్ నర్సింహా రెడ్డి ,వెంకన్న గౌడ్ ,శ్రీనివాస్ ,ప్రభాకర్,మహేందర్ రెడ్డి ,పెంటయ్య ,అయ్యప్ప రెడ్డి ,శ్రీనివాస్ ,నాగార్జున రెడ్డి ,లక్ష్మి పత్తి గుప్తా ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ పై నిరంతరం జిహెచ్ఎంసి అధికారుల పర్యవేక్షణ ఉండాలి:ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.




కాప్రా, ఆగస్టు 22 (తెలుగుతేజం ): ఇంటింటి చెత్త సేకరణ, ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణ పై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. గురువారం ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణపై డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి సర్కిల్ ఏ ఎమ్ ఓ హెచ్ డాక్టర్ లావణ్య, రామ్కీ సంస్థ, చర్లపల్లి కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్వచ్ఛ ఆటో వాలాల తో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల సంఖ్యను పెంచాలని ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ మెకానిజంను అన్ని విధాల ఆధునికరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రామ్కీ సంస్థ ప్రతినిధులకు స్పష్టం చేశారు. రామ్కీ సంస్థ వాహనాల పెంపు ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణపై వారం రోజుల వ్యవధిలో సమూలంగా మార్పులు జరగాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి అధికారులను రాంకీ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు నాయకులు కాసం మైపాల్ రెడ్డి, ఎంపల్లి పద్మారెడ్డి, బైరి నవీన్ గౌడ్, కుమారస్వామి, గంప కృష్ణ, ఎస్ ఏ రహీం, సారా అనిల్ ముదిరాజ్, సారా వినోద్, నవీన్, నరసింహ వంశరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లో హరీష్ రావు నిర్వహించిన పూజల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




ఉప్పల్, ఆగస్టు 22 ( వాస్తవ తెలంగాణ ): ఆగస్టు15 లోగా రైతులందరికి రుణ మాఫీ చేస్తా అని రేవంత్ రెడ్డి యాదాద్రి స్వామి మీద ఒట్టేసి రైతులను దగా చేశారని..తెలంగాణ ప్రజలకు ఎలాంటి కీడు జరగొద్దని కోరుతూ..యాదాద్రి లోని తూర్పు రాజ గోపురం వద్ద మాజీ మంత్రి హరీష్ రావు పాప పరిహార పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చేసిన పాపం తెలంగాణ ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని లక్ష్మీ నరసింహా స్వామికి పూజలుచేశారు. సహచర ఎంఎల్ఏ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 353వ ఆరాధన ఉత్సవాలలో పాల్గొన్న ఎంపీ ఆర్




హబ్సిగూడ, ఆగస్టు 22( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ డివిజన్ గణేష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి దేవాలయం లో శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి 353 వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నామ్ రాజ్ రెడ్డి ,వలపు శ్రీకాంత్ యాదవ్ ,రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ఏం.న్ .రమేష్ , విచరణకర్త బండి వినయ్ ,ఏం.రమేష్ ,ఉపేందర్ రెడ్డి ,గురు రాజా ,విజయ్ విట్టల ,శ్రీనివాస్ దేశాయ్ ,అనుమేష్ కులకర్ణి ,కేశవ్ ,బార్తెస్ ,సందీప్ ,ఆకారపు అరుణ్ ,భాస్కర్ గంగపుత్ర ,షాగా శ్రీధర్ ,గరిక సుధాకర్ ,రఘు ,శంకర్ ,సతీష్ గౌడ్ ,సచిన్ ,అశోక్ ,భాస్కర్ ,ముత్యాల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్డులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు




ఉప్పల్, ఆగస్టు 22( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ రింగ్ రోడ్డులో గురువారం మల్కాజిగిరి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసరావు, ఉప్పల్ ట్రాఫిక్ ఎస్హెచ్ లక్ష్మీమాధవి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు నంబర్ ప్లేట్లు లేని వాహనాలను ఆపి చలాన్లు వేసి, వాహనదారులకు అవగాహన కల్పించారు. 95 బైక్లు, ఐదు కార్లను పట్టుకొని చలాన్లు వేసినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ సరైన పద్ధతిలో ఉండాలని, లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, ద్విచక్ర వాహనం నడిపే వారికి హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ వాహనదారులకు ఎన్నిసార్లు అవగాహన కల్పించినప్పటికిని వారిలో మార్పు రావడంలేదని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ధర్నా ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు




ఉప్పల్, ఆగస్టు 22 (వాస్తవ తెలంగాణ ): అదానీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు చేపట్టింది. అందులో భాగంగా హైదరాబాద్ గన్ పార్క్ వద్ద కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఉప్పల్ నుంచి ఈడీ ఆఫీస్ వరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నిరసన ధర్నాలో పాల్గొన్నారు. హిండెన్బర్గ్ ఆరోపణల నేపథ్యంలో అదానీపై జేపీసీతో విచారణ జరపాలని, సెబీ ఛైర్పర్సన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.

# ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ ఈటలరాజేందర్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన



హబ్సిగూడ, ఆగస్టు 22( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ గణేష్ నగర్ లోని మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మఠం ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకొని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ లు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్ర స్వామి మఠం నిర్వాహకులు ఈటెల రాజేందర్, కక్కిరేణి చేతన లను ఘనంగా సత్కరించారు. స్థానికులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# ఈడి కార్యాలయం ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

**-పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇర్షద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్ )**

**హైదరాబాద్, ఆగస్టు 22( వాస్తవ తెలంగాణ ):** ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం అసెంబ్లీ ఎదుట. గన్ పార్క్ నుంచి ఈడి కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఈడి కార్యాలయం ముందు భారీ ధర్నా చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి, వెంట ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ ,ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇర్షద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్ ) పాల్గొన్నారు.

# సర్టిఫికెట్లు పోయినవి

నేను అనగా వర్కాల సందీప్ గ్రామం నిదానపెల్లి .నేను 2015 నుండి 2018 వరకు రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంపీసీఎస్ పూర్తి చేశాను .ఈ నెల 16న కళాశాలలో టిసి మరియు బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకొని రామన్నపేట నుండి చిట్యాలకు బస్సులో వెళ్తుండగా మార్గమధ్యలో సర్టిఫికెట్లు పోయినవి. సర్టిఫికెట్లు దొరికిన వారు ..9550153529.. నెంబర్ కు.. సమాచారం ఇవ్వగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

# వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి



**-మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి**

ఆర్మూర్ ఆగస్టు 22 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్: ఆర్మూర్ పట్టణంలోని వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన సదస్సును మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని, నేటి సమాజంలో హెల్మెట్ వాడకపోవడం వల్ల అనేకమంది రోడ్డు ప్రమాదాలకు గురవుతూ కుటుంబాలకు దూ-రమవుతున్నారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. హెల్మెట్ వాడిన వారికి తలకు ఎలాంటి దెబ్బలు తగలకుండా రక్షణగా ఉంటుందని, ద్విచక్ర వాహనదారులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాటు, హెల్మెట్ తప్పకుండా ధరించాలని లేనిచో వారికి జరిమానా విధించడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణం చేయరాదని, చరవాణి లో మాట్లాడుతూ ద్విచక్ర వాహనాన్ని నడపకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకుండా రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు . వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల నిబంధనలు, సూచనలు పాటిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా గమ్యాలకు క్షేమంగా చేరాలని, ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని ఈ సంధర్బంగా విజ్ఞప్తి చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

వాస్తవ తెలంగాణ ప్రతినిధి చౌటుప్పల్ :యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నిదాన పల్లి గ్రామానికి చెందిన కడారి మల్లేశం పద్మల కుమారుడు గణేష్- భవాని వివాహ వేడుకలు చౌటుప్పల్ లోని ధర్మోజి గూడెం జయ గార్డెన్స్ లో గురువారం జరిగాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుత్తా నరసింహారెడ్డి, కడారి స్వామి యాదవ్, కొండ మల్లేశం గౌడ్ , దయ్యాల బిక్షమయ్య, కట్టకూరి ప్రసాద్ బాబు, కొండ భీమయ్య, కొండ శ్రీనివాస్, చల్ల భిక్షం యాదవ్, గుత్తా సుధాకర్ రెడ్డి వలమల మల్లయ్య, కడారి మహేష్, బొడ్డుపల్లి లింగస్వామి, కొండ మల్లేశం, బొడ్డుపల్లి మహేష్, కొండ వెంకటేశం, కడారి వెంకటేశం సల్ల మురళి, చల్ల సత్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# స్వీట్ పంపిణీ చేసిన డిపో మేనేజర్ మహేష్ కుమార్




వాస్తవ తెలంగాణ రిపోర్టర్ కాప్రా : కుషాయిగూడ డిపోలో రాఖీ పండుగ సందర్భంగా మన డిపోకు అత్యధికంగా ఆదాయాన్ని సంపాదించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన డిపో మేనేజర్ మహేష్ కుమార్ ఆయన మాట్లాడుతూ సురక్షితంగా వారి వారి గమ్మయ స్థానాలకు చేరివేయడంలో ఇటువంటి ఇబ్బందులు వర్షం ట్రాఫిక్ జామ్ అధికమించి ప్రయాణికులను సురక్షితంగా చేరవేయడంలో అభినందనీయమని అన్నారు అందువల్ల మన డిపోకు అత్యధికంగా 36 లక్షల రావడం జరిగింది ప్రతి ఉద్యోగి స్వీట్ పంపిణీ చేయడం జరిగింది ఇందులో పాలు పంచుకున్న ప్రతి ఒక్క డ్రైవర్, కండక్టర్,గ్యారేజ్,సెక్యూరిటీ, ఔట్సోర్సింగ్ అందరికీ మరోసారి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ రహీం, అసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు, ఎం ఎఫ్ వెంకటేశ్వర్లు కంట్రోలర్ పిఆర్ఎం రెడ్డి, వెల్ఫర్ మెంబర్స్ నర్సింగ్ రావు, సుధా, ఉద్యోగులు పాల్గొన్నారు

# బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్లో ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి




**-యూఎస్ఎఫ్ఐ డిమాండ్**

ఆర్మూర్ ఆగస్టు 22 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ శ్రావణ్: య-ునైటెడ్ భారత విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బీసీ, ఎస్సీ,ఎస్టీ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిద్ధల నాగరాజు, పెద్ది సూరి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు గురుకులాలు,రెసిడెన్షియల్ కాలేజీ హాస్టల్ దాదాపు 50 కి పైగా ఉన్నాయని, అనేక హాస్టల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేకమార్లు సంబంధిత శాఖ అధికారులకు విషయం తెలియజేసిన ఫలితం మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొన్ని సంక్షేమ హాస్టల్లో అద్దె భవనాల్లో కొనసాగుతూ, అరకొర గదులుండి, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా బాత్రూమ్స్ లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా కొన్ని హాస్టల్స్ లకి ఇన్చార్జ్ వార్డెన్ లను పెట్టడం వలన ఆయా హాస్టల్లో పర్యవేక్షణ లోపం కారణంగా, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని, అలాగే కొన్ని హాస్టల్ వార్డెన్స్ మీద గతం నుండి కూడా హాస్టల్ నిర్వాహణలో అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆయా సంబంధిత సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తవ-ువుతున్నాయి. కాబట్టి వెంటనే ఎస్సీ, ఎస్టీ,బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఆయా శాఖ సంక్షేమ హాస్టల్ లను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. లేనియెడల యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమ కార్యచరణ రూపొందించుకొని, కలెక్టరేట్ ని ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ మారుతి మరియు జిల్లా సహాయ కార్యదర్శి వేణు అభిరాం జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ, సీసీఎస్ కార్యాలయాలను సందర్శించిన కమిషనర్ సుధీర్ బాబు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు విభాగాల అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఈ రోజు ఎల్.బి నగర్ లోని రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ, సీసీఎస్ కార్యాలయాల సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఐటి సెల్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి, రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలు కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను అందించడంతో పాటు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, 100 డయల్ వంటి అత్యవసర సేవల అమలులో ఐటి సెల్ పోషిస్తున్న పాత్రను అభినందించారు. ఐటి సెల్ కార్యాలయంలోని సోషల్ మీడియా మరియు ఇతర విభాగాల స్టాఫ్ పనితీరు సమీక్షించారు. సీసీటీవీల అవసరాన్ని ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, వాటి నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల వద్దకు పోలీసులు మరింత త్వరగా చేసుకునేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, నూతన విధానాలను రూపొందించాలని సూచించారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎస్ఓటీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. రాచకొండ పరిధిలో డ్రగ్స్ కల్తీ విత్తనాలను సరఫరా చేసే ముఠాలను ఉక్కుపాదంతో అణచివేయాలని సూచించారు. సీ-సీఎస్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. రాచకొండ పరిధిలో దొంగతనాలకు పాల్పడే అంతర్రాష్ట్ర ముఠాలను పట్టుకోవాలని, ఎటువంటి దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఇళ్లలో లేని సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరింతగా ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఎస్ఓటీ డీసీపీ మురళీధర్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఏసిపి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధ్యానాంజనేయస్వామి సేవలో రోజా



ఎల్బీనగర్, ఆగస్టు 22 వాస్తవ తెలంగాణ న్యూస్: సినీనటి, మాజీ మంత్రి రోజా గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ లోని శ్రీ ధ్యానాంజనేయస్వామి దేవాలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు రోజాను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పురోహితులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శనివారం గంధమహోత్సవం



గూడూరు(వాస్తవ తెలంగాణ): గూడూరు పట్టణంలోని దర్గా వీధిలో వెలసి ఉన్న హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా వారి గంధమహోత్సవం ఈనెల 24 వ తేదీ శనివారం జరగనుందని దర్గా ముజావర్ మగ్దూం అలీషా చిష్టి వుల్ ఖాదరి తెలిపారు గంధ మహోత్సవం సందర్భంగా దర్గా కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా విద్యుత్ దీప పూల అలంకరణలతో ఫకీర్ల జరబులతో పలు దర్గాల పీఠాధిపతుల ప్రార్థనలతో గంధ మహోత్సవం నిర్వహించేట్లు ఏర్పాట్లను చేశారు గంధ మహోత్సవం సందర్భంగా షేక్ వలి క్యాటరింగ్ ఆధ్వర్యంలో దర్గా ఆవరణములో అన్నదానము నిర్వహిస్తారని తెలియజేశారు కావున ప్రతి ఒక్కరూ గంధ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి హజరత్ వారి కృపకు పాత్రులగుదురని పిలుపునిచ్చారు.

# ఆటో డ్రైవర్లు లైసెన్స్ తో పాటు అన్ని రికార్డ్స్ కలిగి ఉండాలి: పీలేరు అర్బన్ సిఐ పి.యుగంధర్





పీలేరు, వాస్తవ తెలంగాణ ,ఆగస్టు 22: ప్రయాణికుల ప్రాణాలు మీ చేతిలోనే ఉంటాయని, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ మాషా అల్లా ఆటో డ్రైవర్లకు సూచించారు. స్థానిక సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ మాషా అల్లా ఆటో డ్రైవర్ల సమావేశంలో ఆటో డ్రైవర్ల కు నియమాలు, నిబంధనలు గురించి పలు సూచనలు సలహాలు అందజేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, పరిమితికి మించి ఆటో ఎక్కించుకోరాదని, ఆటో డ్రైవర్లు యూనిఫామ్ కచ్చితంగా ధరించాలని తెలిపారు. రోడ్లపై ఆటోలను ఇష్టానుసారం నిలబరాదని అన్నారు. అన్ని నియమాలు తెలిసినా కొందరు ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే వ్యవహార శైలి మార్చుకొని ప్రజలకు, పోలీసులకు సహకరించాలని కోరారు. ఆటోలో గుర్తింపు కార్డు ఖచ్చితంగా అతికించాలన్నారు. ఈ గుర్తింపు కార్డులో ప్రయాణికులకు ఉపయోగపడేలా డ్రైవర్ వివరాలు ఉంటాయని తెలిపారు. వీటి ద్వారా ప్రయాణికులు ఆటో డ్రైవర్ వివరాలు తెలుసుకునే వీలుంటుందని తెలిపారు. అనంతరం గుర్తింపు కార్డులను,ఆటో సీరియల్ నెంబర్లను ఆవిష్కరించి ఆటో డ్రైవర్లకు అందజేశారు. పై కార్యక్రమంలో పీలేరు ఎస్.ఐ బాలకృష్ణ, ఆర్టీసీ బస్టాండ్ మాషా అల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు చాంద్ బాషా (చాను), కార్యదర్శి మహబూబ్ బాషా, ఆటో యూనియన్ నాయకులు మహమ్మద్ ఖాసిం, కిషోర్ కుమార్ రాజు, పి.ఖాదర్ వలీ(మారెళ్ళ), ఎస్.రఫీ, ఎస్.వసీం, బీరువా రఫీ, ఎస్.జాకీర్, ఎస్. మహమ్మద్, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు

# వన మహోత్సవం నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద



సదాశివపేట వాస్తు తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల%శీ% సూరారం గ్రామంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామ అభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వం వన మహోత్సవం నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద ప్రోగ్రాం కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మల్లికార్జున్ హెడ్మాస్టర్ శివ శంకర్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజు అంగన్వాడి టీచర్లు సరూప రాణి మహేశ్వరి ఆశ వర్కర్ శోభ లక్ష్మి బందయ్య చంద్రయ్య మరియు గ్రామ పెద్దలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం పొంతనలేని మాటలు మాట్లాడుతుంది




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు : ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే.. మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ జిల్లా కేంద్రంలోని గురువారం నాడు హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి . మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే%ూ% మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని%ూ% కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆయోమయానికి, ఆవేదనకు గురి చేయటమేమిటనీ ప్రశ్నించారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి%ూ% మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురి చేసిన విధంగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ 50 శాతం చేశారని, రుణమాఫీపై ముఖ్యమంత్రి ఒక మాట,మంత్రులు మరో మాట చెప్తున్నారని విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తాం,రైతన్నలకి ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు భారత రాష్ట్ర సమితి తరపున ప్రభుత్వం పైన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులకిచ్చిన రూ 2 లక్షల రుణమాఫీ చేయాలి.కేసీఆర్ పాలన లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాం. అమలు కానీ హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజలను భ్రమలో పెట్టి ఓట్లు వేయించుకుంది. రైతుల పట్ల రేవంత్ మొసలి కన్నీరు కారుస్తున్నారు,ఋణ మాఫీ కానీ రైతులు రోడ్లు ఎక్కుతున్నారు. రుణమాఫీ ఎగ్గొట్టే ఆలోచనలో కాంగ్రెస్ సర్కార్ ఉంది. కేసీఆర్ రూ 17 వేల కోట్లు ఇస్తే ఒక లక్ష రుణమాఫీ అయింది, కేసీఆర్ రైతుల పక్షపాతి.రైతుల రుణమాఫీ కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తాం.

ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటిల అమలు కోసం బీఆర్ఎస్ ఉద్యమిస్తోంది. రైతు భీమా పథకానికి సంబంధించి ప్రభుత్వం ఇంత వరకు రెన్యూవల్ చేయలేదు.క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ తప్పిదాలను బీఆర్ఎస్ శ్రేణులు రైతులకు వివరించాలి అని అన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రైతులను రోడ్లపైకి తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనం మొదలైందని అన్నారు. ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు నేడు గుర్తిస్తున్నారని చెప్పారు. తప్పుడు లెక్కలతో రుణమాఫీ చేయకుండా మాయ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తీసుకున్న రుణాలు చేసిన మాఫీకి ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు ఎలాంటి పొంతనలేదని మండిపడ్డారు . కెసిఆర్ గారిని నమ్మినన్నంత వరకు రాష్ట్రంలో రైతులకు ఏ కష్టం రాలేదు కాంగ్రెస్ మాటలతో ప్రజలు నిండా మునిగారన్నారు. రుణమాఫీ కానీ రైతుల ప్రక్షాళన నిలిచి తప్పకుండా రైతులందరికీ రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షాన నిలుస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్,లింగ రెడ్డి,కండెల. సాయిలు,జుబేర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, విశ్వం,రాజు, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం,చంద్రకళ,మెదక్ శంకరంపేట్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాల గౌడ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు గడిల శ్రీనివాస్ రెడ్డి, నర్సారెడ్డి, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చంద్రం, నాయకులు చింతల నర్సింలు, ప్రభు రెడ్డి,సాంగ. శ్రీకాంత్, సాప. సాయిలు, ముకుందాం, పాపయ్య, రుక్మాచారి, అర్జున్, ఫాజిల్, సాయ గౌడ్, కృష్ణ గౌడ్, సాయిలు,కిరణ్ అర్జున్, చందు పాషా మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, మండల పార్టీ నాయకులు, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంగారెడ్డి బస్సులు సమయపాలన పాటించాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం: సంగారెడ్డి ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సందీప్ డిమాండ్ గురువారం సంగారెడ్డి డిపో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం డిపో మేనేజర్ కు వినోద్ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలకు వెళ్లే సమయాల్లో బస్సు రాకపోకలు ఆలస్యం కావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పిడిఎఫ్ యు సందీప్ తెలిపారూ. మహిళలకు ఉచిత ప్రయాణం బస్సుల్లో అయినప్పటి నుంచి బస్సులు సమయపాలన పాటించలేదని సంగారెడ్డి విద్యార్థి ఫెడరేషన్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సులు వేసిన విద్యార్థులకు కేటాయించే బస్సులు ఉండాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు. డిపోలో మేనేజర్కు ఇచ్చినటువంటి వినతిపత్రం కూడా వాళ్లు విని సరి చేయకపోతే విద్యార్థులు ధర్నాలు చేసే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిప్పర్ల ఓవర్ లోడుతో.! అడుగడుగున గుంతలు.

**క్రషర్ల వాహనదారులే కారణం**
**-కాంగ్రెస్ పార్టీ నాయకులురాజు గౌడ్**



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: ఓవర్ లోడుతో అడుగడుగున గుంతలు పడి వర్షపు నీటితో నిలువవుతు గుంతలు ఎక్కడో దారి ఎక్కడో తెలియని పరిస్థితి సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల్ మాదారం, జిన్నారం మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ పార్క్ కు సుమారు 1000 మందికి పైగా ఉపాధి కోసం మహిళలు నడుచుకుంటూ, ఆటోలలో వెళ్తారు. ఈ దారి ప్రతి వర్షాకాలం గుంతలుగా ఏర్పడి తీవ్ర ఇబ్బంది ఉండేది. ఈ సంవత్సరం ఇబ్బంది కలవకూడదని జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజు గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని సొంత నిధులు ఖర్చుపెట్టి రోడ్డు మరమ్మత్తులు చేయగా క్రషర్ల వాహనదారులు మాత్రం ఎన్నిసార్లు మొరపెట్టుకున్న విన్నపాపాన పోలేదు. రోడ్డు నాశనం చేస్తున్నారని ఆ దారిలో ప్రయాణించే వాళు ్ళ చెబుతున్నారు. ఉపాధి కోసం నడుచుకుంటూ వెళ్లే మహిళలు, ద్విచక్రం పైన వెళ్లే వాహనదారులు డ్యూటీ కి వెళ్లాలంటే ఇబ్బంది అవుతుంది అని వాపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మెడికల్ డివైస్ పార్క్ కు మా గ్రామం, జిన్నారం మండల్ చుట్టుపక్కల గ్రామాలు నుండి కూడా 1000 లాది మంది ప్రజలు ఉపాధి కోసం, మధ్యతరగతి కుటుంబాలు వస్తున్నారన్నారు. వారి కోసం అని మేము మా నాయకులు మంతా కలిసి ఈ రోడ్డుని మరమ్మత్తులు చేశాము కానీ ఈ క్రషర్ల వాహనదారులు మాత్రం ఎన్నిసార్లు చెప్పినా ఇదే దారిగా వెళుతున్నారన్నారు. ఇంతకుముందు గండిగుడం వైపు వెళ్లేవారున్నారు. ఈ క్రషర్ల యాజమాన్యం దారి వెంట ప్రయాణిస్తూ గంపడు మట్టి పోసిన పాపాన పోలేదు కానీ వేము మా ప్రజల కోసం , డ్యూటీకి వెళ్ళు వారికోసం మరమ్మత్తులు చేసిన రోడ్డును గుంతల మయంగా మళ్లీ పాత రోడ్డుల చేస్తున్నారన్నారు. ఈరోజు అదే విషయాన్ని తెలియజేసి ఆ వాహనదారులను పాతదారి వెంట వెళ్ళమని చెప్పామన్నారు. ఈ కార్యక్రమంలో వాడు సభ్యులు ఠాగూర్ రాజేందర్ సింగ్, కుమ్మరి కుమార్, నరసింహ, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీ పై బగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

**-రైతులపై రేవంత్ సర్కార్ పూటకో మాట**
**సగం మంది రైతులకు రుణమాఫీ అమలు కాలేదు**
**- గుమ్మడిదల జాతీయ రహదారిపై ప్లకార్డులు పట్టి నిరసన**





**వ్యక్తం చేసిన నాయకులు, రైతులు**
**-రుణమాఫీ అయ్యేంతవరకు రైతుల పక్షాన పోరాడుతాం**

అంబేద్కర్ కు వినతి పత్రం కళాకారుల పాటలతో నిరసన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులందరికీ రెండు లక్షల రూపాయల మాఫీ చేస్తామని చెప్పి దగా చేశారని టిఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా



మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు.. గురువారం పటాన్చెరువు నియోజకవర్గ రైతు మహాధర్నా కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కళాకారుల పాటలతో నిరసన గళం వినిపించారు గుమ్మడిదల మండలంలోని వివిధ గ్రామాల రైతులు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డుపై బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు సింధు ఆదర్శ్ రెడ్డి, బాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి గోవర్ధన్ రెడ్డిలు రేవంత్ సర్కార్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ కి 40 వేల కోట్లు అవుతుందని ఆ తర్వాత 31 వేల కోట్లు అని చెప్పి బడ్జెట్లో మాత్రం 26 వేల కోట్లు కేటాయించి తెలంగాణ రైతులను రేవంత్ సర్కార్ మోసం చేయడం దారుణం అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ అనుసరిస్తున్న ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు ప్రతి ఒక్కరు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల పూటకో మాట వ్యవరిస్తుందని రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదని పూర్తి రుణమాఫీ చేశామని కాంగ్రెస్ నాయకులు సంకలు గుద్దుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా మహా ధర్నా నిరసన కార్యక్రమంతో బాలనగర్ మెదక్ హైవేపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ మెటు కుమార్ యాదవ్, మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి వెంకటేష్ గౌడ్, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, పొన్నాల విష్ణువర్ధన్ రెడ్డి, గౌరీ శంకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ నియోజకవర్గ తాజా మాజీ సర్పంచులు ఎంపిటీసీలు కౌన్సిలర్లు వార్డ్ సభ్యులు నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి



వాస్తవం తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతున్న క్రమంలో పోతన శెట్టిపల్లికి చెందిన ఒక మహిళ పురుగుల మందు డబ్బా తీసుకొని ధర్నాలో పాల్గొని. తమకు 70 వేల రూపాయల రుణమాఫీ జరగలేదని మూడు విడతలుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వం రుణం మాఫీ చేయలేదని పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుంటానంటూ హల్ చల్ చేయడంతో. వెంటనే స్పందించిన పోలీసులు మహిళా చేతిలో నుండి పురుగుల మందు డబ్బా ను తీసుకున్నారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న రైతులు బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మెదక్ నియోజకవర్గానికి సంబంధించి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మెదక్ నియోజకవర్గనికి చెందిన వివిధ గ్రామాల లబ్ధిదారులకు పలు అనారోగ్య సమస్యలతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేసుకున్న లబ్ధిదారులకు గురువారం నాడు తన క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందించారు.మెదక్ నియోజక వర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు దాదాపు 12.36 లక్షల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజలు అనారోగ్యానికి గురయి ఉన్నత వైద్యం పొందిన వెంటనే సిఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆసుపత్రి ఖర్చులను అందించడం జరిగిందని,భవిష్యత్ లో సైతం మరింత మందికి సిఎం రిలీఫ్ ఫండ్ నుండి మరింత సహాయం చేస్తామని ఎమ్మెల్సీ తెలిపారు.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి,శ్రీను నాయక్,సాయ గౌడ్ లు వారితో పాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# సంగారెడ్డి బ్యాంకు ఉద్యోగుల క్యాండిల్ ర్యాలీ.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: కలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బ్యాంక్ ఉద్యోగులు మహేష్ పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులపై విచక్షణ రైతంగా విమర్శించడం సరికాదని ఉద్యోగులు తెలిపారు. కలకత్తా నే కాదు ఈ ప్రాంతంలోనైనా ఏ నగరంలోనైనా ఇలాంటి ఘోరాలు జరగకుండా చూడాలని ఉద్యోగస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. విద్యార్థులపై అత్యాచారం గానీ వేధించడం గానీ చేసినట్టువారిని కఠినంగా ఉరిశిక్ష చేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పవన్, కార్యదర్శి వెంకటేష్, సభ్యులు అమూల్య మహేష్ పాల్గొన్నారు.

# కొల్చారం పోలీస్ స్టేషన్ను ఆకస్మితంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



వాస్తవతెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: కొల్చారం పోలిస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి .ఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలి తరచూ నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు. తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. అంకితభావంతో విదులు నిర్వర్తించాలి కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలి, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి బాధితులకు న్యాయం జరుగుతుందని నమ్మకం కలిగించాలి జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి. గురువారం జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి . మెదక్ రూరల్ సర్కిల్ పరిదిలోని కొల్చారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను కొల్చారం ఎస్.ఐ .మహమ్మద్ గౌస్ జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి .గారికి వివరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి. మెదక్ రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ .రాజశేఖర్ రెడ్డి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలసి మొక్కలు నాటి అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి . పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, ស ి ស ి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అలాగే ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియామాలు పాటించాలని తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. అలాగే బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి. స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి.ప్రసన్న కుమార్ .మెదక్ రూరల్ సిఐ. రాజశేఖర్ రెడ్డి . పోలీస్ స్టేషన్ సింబ్బంది పాల్గొన్నారు.

# నూతన రాష్ట్ర పద్మశాలి అధ్యక్షునికి శుభాకాంక్షలు వెలువ



కూకట్ పల్లి ఆగస్టు 22 (వాస్తవ తెలంగాణ ) : తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షునిగా అత్యధిక మెజారిటీ తో ఘన విజయం సాధించిన శ్రీ వల్లకాటి రాజ్ కుమార్ నీ గురువారం మల్కాజ్గిరి వారి నివాసంలో కలిసి శాలువా తో సత్కరించి పూల మాల వేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్విన్ కాలనీ పద్మశాలి సంక్షేమ సంఘం ఈ కార్యక్రమంలో నోముల ఆంజనేయులు నేత, జిల్లా గణేష్ నేత,శ్రీరాముల వెంకట కుమార్ నేత డాన్ వెంకట్ ,బూర చిరంజీవి నేత,మక్యం నవీన్ నేత, డాక్టర్ వంగరి విష్ణు నేత, సూపల ఆంజనేయులు నేత తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి క్రీడలకు 2.80 లక్షల నిధులు కేటాయింపు.



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. ఆ సంగారెడ్డి జిల్లా ఈనెల 30వ తేదీ వరకు నిర్వహించే మండల స్థాయి క్రీడలకు రు. 2.80 లక్షల నిధులను విడుదల చేసినట్లు డియో వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క మండలానికి రూ. 10 వేల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో మండల స్థాయి క్రీడలు నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ చూపినటువంటి విద్యార్థులకు జిల్లా స్థాయికి ఎంపిక చేయాలని సూచించారు. అట్టహాసంగా జరుగుతున్నటువంటి మండల స్థాయి క్రీడ పోటీలకు వివిధ మండలాలలో విశేష స్పందన వస్తుందని ఆయన తెలిపారు. క్రీడలు ఆడక చాలా రోజులైంది అని విద్యార్థులు కూడా మబ్బు నిదురలో ఉన్నారని వారికి క్రీడలను నేర్పిస్తే క్రీడా విభాగం నుండి ఒక టీచర్ను కేటాయిస్తే ప్రతి పాఠశాలలో ఒక క్రీడా వీటిని నిర్మించాలని తెలిపారు. అలాంటప్పుడు జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగి నేషనల్ లెవెల్ కు వెళ్తారని మండిపటదాలతో విద్యార్థులు ఉంటారని ఆయన తెలిపారు.

# ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో అంటూ వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి అన్నారు. మ్యారేజ్ సందర్భంగా సంగారెడ్డి మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో కళాకారుతో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత పై కళాకారులు చేస్తున్న ప్రచారం అభినందనీయమని తెలిపారు. చెత్తను ప్రతి ఒక్కరూ ఎవరి చెత్తబుట్టలో వాళ్ళు వేసుకొని వచ్చినటువంటి మున్సిపల్ బండిలో వేయాలని ఆమె తెలిపారు. ఇక్కడ పడితే అక్కడ పరిసర ప్రాంతాల్లో చెత్తను వేస్తే ఆ చెత్తకు దోమలు పందులు వచ్చి తిరగడం వలన అనారోగ్యం పాలయితారని ఆమె తెలిపారు. మలేరియా డెంగు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అందరూ పరి శుభ్రతపాటించాలని ఆమె తెలిపారు. దోమలు రాకుండా ఇళ్లల్లో కూడా దోమల పరదాలు




ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కాలనీలో అయినా చెత్తాచెదారం కనిపిస్తే వారు మున్సిపల్ ఆఫీస్ కి ఫోన్ చేయాలని ఆమె ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# బస్సు ఎక్కాలంటే భయమేస్తోంది



పుల్కల్, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని ప్రజలు గ్రామాలకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవలసి వస్తుంది ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయం ప్రజలను మరియు స్కూల్ పిల్లలను వెంటాడుతోంది రద్దీకి అనుగుణంగా ఆర్టిసి బస్సులు లేకపోవడంతో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రమాదకరంగా ప్రయాణం చేయవలసి వస్తుంది సంగారెడ్డి నుండి సింగూర్ మార్గంలో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటమే కాకుండా ఉపాధ్యాయులు ఉద్యోగులు ఈ రూట్లో రావాలంటే భయపడుతున్నారు ఉల్కల్ మండలాల్లో ఉన్న దాదాపు 19 గ్రామాల ప్రజలు ప్రయాణం సాగిస్తున్నారు ఉదయం గొంగు లూరు నుండి పుల్కల్ వెళ్లే సమయంలో సాయంత్రం ముద్దాయి పేట చౌరస్తా నుండి సంగారెడ్డి వెళ్లే సమయంలో ముద్దాయి పేట వద్ద నిండి బస్సు నిండిపోతుంది మిగిలినవారికి చోటు దొరకడం లేదు ఒకవేళ జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులని ప్రజలు అడుగుతున్నారు అయ్యా మేనేజర్ అదనంగా ఒక బస్సు నడపమని మండల ప్రజలు కోరుతున్నారు

# లేఅవుట్ రెగ్యులేషన్ స్కీమ్ ఎల్ ఎల్ ఆర్ ఎస్

**మొబైల్ యాప్ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే అధికారులకు శిక్షణ కార్యక్రమం**



**నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ : ప్రతినిధి ఆంజనేయులు గురువారం మెదక్ విద్యుత్ కాలనీలో క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) మొబైల్ యాప్ పనితీరును జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఎల్ .ఆర్ .ఎస్ ఫీల్డ్ వెరిఫికేషన్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ప్రాసెస్ లో భాగంగా లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకం క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయడానికి ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ అమలు చేయాలన్నారు క్షేత్రస్థాయి పరిశీలన మొబైల్ యాప్ ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ అధికారులకు దరఖాస్తులు ప్రాసెస్ చేసే విధానం ప్రభుత్వ నిర్దేశించిన మూడు నెలల గడువులోపు ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ రోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిఎల్పిఓలకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం అవగాహన చేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్ డి ఎల్ పి ఓ లు ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

# జర్నలిస్టు రాజు కుటుంబానికి అండగా ఉంటాం

**-జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి**



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న జర్నలిస్టు మిత్రుడు అస్క రాజుకు, వారి కుటుంబానికి అండగా ఉంటామని సిద్దిపేట జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి అన్నారు. దిశ దినపత్రిక దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ అస్క రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు రంగాచారి గురువారం ఆయనను ఆసుపత్రిలో పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రభుత్వం తరుపున జర్నలిస్టు కుటుంబానికి అందాల్సిన బెనిఫిట్ లను అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు . అయన వెంట జర్నలిస్టు లు మహేష్, మూర్తి నరేష్ రెడ్డి, గట్టు ప్రసాద్, శ్రీధర్ తదితరులున్నారు

# మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి ఆగస్టు 22 (వాస్తవ తెలంగా) కూకట్ పల్లి లి లో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరు. మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయ కుమార్ గుప్తా కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జయకుమార్ గుప్తా మాట్లాడుతూ కృషితో నాస్తి దుర్భిక్షం అనే పదానికి చిరంజీవి నిలువెత్తు నిదర్శనం అన్నారు. చలనచిత్రంతో పాటుగా ప్రతి రంగంలో తనను అభిమానించే అభిమానుల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతూనే ఉంది. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది స్వయం శక్తి ,స్వయం ఉపాధితో రాణిస్తున్నారు . రానున్న రోజుల్లో ప్రేక్షకులకు ఆనందం పంచే చిత్రాలతో పాటుగా సందేశాత్మక చిత్రాల్లో నటించాలంటూ జయ కుమార్ తన ఆకాంక్షను తెలియజేశారు. కార్యక్రమంలో మెగా ఫాన్స్ కోహిర్ నాగరాజు



యాదవ్ , బాలగోని నరసింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి తాసిల్దార్ కార్యాలయం ముందు బి ఆర్ ఎస్ ధర్నా.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: అడ్డగోలు ఆంక్షలు... అర్థం లేని షరతులు – ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రైతుల నడ్డి విరిచి , మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు అన్నారు ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతు రుణాన్ని మాఫీ చేయాలని సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.రైతులను నట్టేట ముంచే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది...తూతూ మంత్రంగా రైతు రుణమాఫీ చేసి పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేసినట్లు చెబుతున్నారు. రైతు రుణమాఫీ పై మంత్రులకే క్లారిటీ లేదు. ఒక మంత్రి ఒకలాగా ,ఇంకో మంత్రి ఇంకొలగా పూటకో మాట రోజుకో తీరు. అడ్డగోలు ఆంక్షలు. అర్థం లేని షరతులతో రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది. అర్హులైన రైతుల్లో పావు శాతం మంది రైతులకు కూడా మాఫీ కాలేదు.రుణమాఫీ చేస్తానని దేవులపై ఓట్లు వేసి అమలు చేయకుండా రేవంత్ రెడ్డి దైవ ద్రోహానికి పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇచ్చిన హామీల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన అలవికాని హామీలను నెరవేర్చాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజల వెంట ఉండి పోరాటం చేస్తాం. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, పట్నం మాణిక్యం, హకీం, మందుల వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసిలు మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, పాండు, ప్రభాకర్ ,శ్రీనివాస్ రెడ్డి,రషిద్ , మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి ,మధుసూదన్ రెడ్డి , మ్యాకం విటల్ ఆంజనేయులు ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు నర్సింలు ,వీరేశం ,మాజీ సర్పంచులు ,మాజీ ఎంపీటీసీ లు , బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ,మహిళలు పాల్గొన్నారు.

# మనోవికాసముపై అవగాహన కార్యక్రమం

**తారా ప్రభుత్వ కళాశాల అటానమస్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

సదాశివపేట వాస్తు తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో జెండర్ సెన్సిటైజేషన్ మరియు మనోవికాస అభివృద్ధి పై రూబిరో అనే స్వచ్ఛంద సంస్థ సహకారముతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. మారిన పరిస్థితుల కనుకూలంగా సమాజంలో అన్ని మార్పులు వస్తున్నాయని, స్త్రీలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించడం ఆనందంగా ఉందని ,స్త్రీలు ఇంకా అనేక రంగాలలో ముందుకు రావలసిన అవసరం ఉందని, అవకాశాల ముందు అందరూ సమానమేనని ప్రిన్సిపల్ తెలిపినారు .అదే విధంగా ఎవరైనా ఏ రంగంలోనైనా ఉన్నతంగా రాణించాలంటే దానికి నిబద్ధత, మానసిక వికాసము ఉండాలని తెలిపినారు. మానసిక వికాస అభివృద్ధి వ్యక్తి జీవన విధానాన్ని మెరుగుపరచడమే కాకుండా, సమాజంలో ఒక విన్నతమైన వ్యక్తిగా జీవించడానికి ఇది




తోడ్పడుతుందని తెలిపినారు. రుబిరో వంటి స్వచ్ఛంద సంస్థలు ఇటువంటి అవగాహన కార్యక్రమాన్ని విద్యాసంస్థలలో నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం చాలా సంతోషకరమని, దానికి తన మరియు తన అధ్యాపక బృందం యొక్క పూర్తి సహకారము ఎప్పుడూ ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ సదాశివపేట కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సిద్ధులు ఎన్ఎస్ఎస్ అధికారులు, రుబ్బిరో స్వచ్ఛంద సంస్థ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి జిల్లా కంది మండలం కాశి పురం లోని కస్తూర్బా బాలికల పాఠశాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఆకసికంగా తనిఖీ చేశారు బాలికలకు మేను ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా పాటలు బోధించాలని ఉపాధ్యాయులకు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పాఠశాలలో మొక్కలను నాటుకోవాలని అలాగే పరిశుభ్రంగా పచ్చదనంగా ఉండాలని ఆమె తెలిపారు. విద్యార్థులకు ఒక గంట పాటు క్రీడలు ఆడిపించాలని ఆమె తెలిపారు. విద్యార్థులకు భోజనం ఎలాంటి వసతులు ఇబ్బంది కలిగిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# సంగారెడ్డి పట్టణంలో 24న డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: విద్యార్థులు ప్రజలు చేయి చేయి కలుపుదాం డ్రగ్స్ మహ్మారని తరిమికొడదాం అనేటువంటి నినాదంతో ఈనెల 24వ తేదీన సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కోర్టు వరకు ఉదయం ఏడు గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రూపేష్ గురువారం ఒక్క ప్రకటనలో తెలిపారు. యువతీ యువకులు డ్రగ్స్ పై మోజుతో చెడు అలవాట్లకు దూరమై మంచి ప్రవర్తన సద్గుణాలు నేర్చుకోవాలని ఈ యొక్క ర్యాలీ ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు. డ్రగ్స్ గంజాయి మద్యానికి అలవాటు పడి ఎందరో జీవితాలు ఖరాబ్ చేసుకున్నారని వారి జీవితాల కోసం శాంతియుతరాలి సంగారెడ్డిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు యువకులు, విద్యార్థులు ర్యాలీకి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# మెదక్ ఎంపీ స్వగ్రామంలో కుల బహిష్కరణ.!

**అనారోగ్యంతో మరణించిన బండమీది సాయిలు.**
**దహన సంస్కారాలకూ కులస్తులు రాని వైనం.**
**సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండలంలో ఘటన.**



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో: సిద్దిపేట జిల్లా దుబ్బాక మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండలం బొప్పాపూర్‌లో కుల బహిష్కరణ జరిగింది. భూ తగాదాల్లో నెలకొన్న వివాదంతో బండమీది సాయిలు కుటుంబాన్ని కుల బహిష్కరణ చేయగా, ఆయన బుధవారం మరణించడంతో కులస్తులు అంత్యక్రియలు రాని పరిస్థితి ఉంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. బొప్పాపూర్ గ్రామంలో ఎస్సీ సామాజిక తరగతికి చెందిన బండమీది మల్లయ్య, సాయిలు అన్నదమ్ములు. సాయిలు గతంలో నక్సలిజంలో చేరి బయటకు వచ్చారు. అనంతరం ఆయన ఎంపీగా, ఎమ్మెల్యేగా, సర్పంచ్‌గా పోటీ చేశారు. ఎంపీగా పోటీ చేసిన ఆయన డిపాజిట్ కూడా దక్కించుకున్నట్టు సమాచారం. బండమీది మల్లయ్య భార్య బాలమణి బొప్పాపూర్ తాజా మాజీ సర్పంచ్. మాదిగ కులస్తులైన వీరిద్దరికీ కుల సంఘం పెద్దలతో గత కొన్నేండ్లుగా భూ వివాదం నడుస్తోంది. ఈ విషయంలో కుల బహిష్కరణ గురైన వీరు మూడేండ్ల క్రితం కొంత మొత్తంలో జరిమానా చెల్లించి మళ్లీ కులంలో చేరారు. అప్పటి నుంచి మల్లయ్య, సాయిలు కుటుంబ సభ్యులతో కులస్తులు పట్టీ పట్టనట్టుగానే వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో తాజా మాజీ సర్పంచ్ బావ అయిన బండమీది సాయిలు మంగళవారం మరణించారు. అంత్యక్రియల కోసం కుల పెద్దలను రావాలని కోరగా అందుకు వారు నిరాకరించారు. బుధవారం ఉదయం అంత్యక్రియల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి డప్పు కొట్టేందుకు రావాలని కోరినా. కులస్తులు రాలేదు. సాయిలు అంత్యక్రియలకు వెళ్లిన కులస్తులకు రూ.5000 జరిమానా విధిస్తామని కుల పెద్దలు వార్నింగ్ ఇచ్చినట్టు సాయిలు కుటుంబీకులు చెప్తున్నారు. పోలీసులు కుల పెద్దలను సంప్రదించి చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. దాంతో చేసేదేమీ లేక పక్క గ్రామం నుంచి డప్పు కొట్టే వారిని రప్పించుకొని సాయిలు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ఘటన పట్ల గ్రామస్తులు, దుబ్బాక నియోజకవర్గంలోని పలువురు నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నర్సాపూర్ పోచారం అడవులను పరిశీలన



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:తెలంగాణ పర్యావరణ ,పర్యాటక కార్యకలాపాలు మరియు ప్రకృతి శిబిరాలు. అద్భుత ప్రతిభా పాటవాలు నేర్పిస్తాయి. యునైటెడ్ స్టేట్స్ నుండి ఒక ప్రతినిధి బృందం మిస్టర్ పాల్ గ్రోవ్, క్లర్క్, సెనేట్ అప్రాప్రియేషన్స్ కమిటీ కొనియాడారు. మెదక్ జిల్లా నర్సాపూర్, పోచారం, మెదక్ అడవుల పరిశీలన గురువారం మెదక్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి నర్సాపూర్, పోచారం, మెదక్ అడవులను, పరిశీలన చేసి, డైగ్రో ఫారెస్ట్రీ, ఫారెస్ట్ యాక్టివిటీస్, ప్లాంటేషన్ యాక్టివిటీస్, టూరిజం యాక్టివిటీస్ సుదీర్ఘంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పర్యావరణ, పర్యాటక, అడవి తోటల కార్యకలాపాలు ప్రకృతి సంపద అద్భుత ప్రతిభను చూపిస్తాయని ప్రకృతి సంపద సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకులను ఆకర్షిస్తాయని కొనియాడారు.అర్బన్ ఫారెస్ట్ పార్క్ అర్థం చేసుకోవడానికి యావరణ , పర్యాటక కార్యకలాపాలు మరియు ప్రకృతి శిబిరాలు.అడవులు, అడవి గురించి అటవీ అగ్ని వంటి నిర్వహణ కార్యకలాపాలు గైని సాయిలు, రీజనల్ డైరెక్టర్ –తెలంగాణ జట్టులో భాగమై సుదీర్ఘంగా. మెదక్ జిల్లా అటవీ సంపద గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తో కమిటీ సభ్యులు సమావేశమై మెదక్ జిల్లా క్షేత్రస్థాయిలో అటవీ కార్యకలాపాలు, ప్లాంటేషన్ టూరిజం అన్ని అంశాలలో ప్రథమంగా ఉందని కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవుల పునరుద్ధరణ అగ్ని ప్రమాదాల నిరోధించడం అడవులను పెంచడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అటవీ వనరులు ప్రధానోపాత్ర పోషిస్తున్నాయని పర్యావరణ పరిరక్షణకు గ్రామీణ పేదల జీవనోపాధికి ఉపయోగపడుతున్నాయని వివరించారు. ఈ పర్యటనలో ఎం .ఆర్. పాల్ రాడెమాకర్, రాష్ట్రం , డిపార్ట్మెంట్ సెనేట్ మరియు ఎం .ఆర్ .మార్క్ తేజంఫెల్డ్. డైరెక్టర్ జనరల్ డెవలప్‌మెంట్ కార్యాలయం, సాల్ ఇండియా ఎం. ఆర్ .వర్గీస్ పాల్, . ఎం .ఆర్ .సి. శర్వణన్, లా ఎఫ్. ఎస్. చీఫ్ కన్జర్వేటర్, డిప్యూటీ డైరెక్టర్, జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ సాల్స్. సాలఇండియా మరియు ఫారెస్ట్ –ప్లస్ బృందం డాక్టర్ ఉజ్వల్ ప్రధాన్, పార్టీ చీఫ్, ఎం .ఆర్.. ఆశిష్ రాజ్. పార్టీ డిప్యూటీ చీఫ్, మరియు .ఎం .ఆర్. గైని సాయిలు, రీజనల్ డైరెక్టర్ –తెలంగాణ,డాక్టర్ ఉజ్వల్ ప్రధాన్, పార్టీ చీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గౌడ్ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్.



వాస్తవ తెలంగాణ జిల్లా బ్యూరో: సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ రాయపోల్ మండల ఉపాధ్యక్షుడు వెంకట్ గౌడ్ గారి తమ్ముడు యాదగిరి గౌడ్ గారి నూతన గృహప్రవేశం సందర్భంగా వారి నూతన గృహానికి విచ్చేసి అభినందనలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఈ కార్యక్రమంలో దుబ్బాక మాజీ జడ్పిటిసిఅబ్బులు రాజలింగం గౌడ్, రాయపోల్ మండల్ యువ నాయకులు ప్రసాద్ గౌడ్,రాములు గౌడ్ మహేంద్ర గౌడ్,భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# 75 వేలే మాఫీ చేయని ప్రభుత్వంలో 2 లక్షల రుణమాఫీ ఎక్కడ జరిగింది ?

**– ప్రభుత్వాన్ని నిలదీసిన మహిళ రైతు వెంకటమ్మ**





**– మండల కేంద్రమైన కుల్చారంలో బి ఆర్ ఎస్ శ్రేణుల ధర్నా**
**– పురుగుమందు డబ్బాతో హఠాత్తుగా ధర్నాలోకి దూసుకొచ్చిన మహిళ రైతు**
**– పోలీసుల జోక్యంతో తప్పిన ప్రమాదం**
**– తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన మరో గిరిజన మహిళా రైతు**
**– రెండు లక్షల రుణాలున్న రైతులందరికీ మాఫీ చేయాలంటూ తహసిల్దార్ కు వినతి పత్రం**

కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్: తనకు 75 వేలే మాఫీ కాలేదని ఇక రెండు లక్షల రుణం ఇక్కడ మాఫీ చేసిందో చెప్పాలని ఓ మహిళ రైతు ప్రభుత్వాన్ని నిలదీసింది. మండల కేంద్రమైన కొల్చారం లోని బస్టాండ్ వద్ద మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారిపై బి ఆర్ ఎస్ శ్రేణులు రెండు లక్షల రుణాలు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు రెండు లక్షల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి గ్రామాలలో బాండ్ పేపర్లు పంచారని, తీరా చూస్తే 40 శాతం మందికి మాఫీ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ మాట్లాడుతూ కేవలం 18 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి 40 వేల కోట్లు మాఫీ చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మహిళలకు ఇస్తానన్న 2500 ఇవ్వలేదని, నిరుద్యోగులకు ఇస్తామన్న 4 వేల నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఇచ్చిన ఆరు గారెంటీలలో ఒకటి మాత్రమే పూర్తిచేసి బింకాలు పోవటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేసే వరకు ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. పురుగుమందు డబ్బాతో మహిళ: ఇదిలా ఉండగా టిఆర్ఎస్ శ్రేణులు ధర్నాకు కూర్చున్న క్రమంలో పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన మజీద్ పల్లి వెంకటమ్మ అనే మహిళ రైతు పురుగుల మందు డబ్బాతో ప్రత్యక్షమై హల్చల్ చేసింది. దీంతో పోలీసులు కలగజేసుకొని ఆమె రా దగ్గర పురుగుల మందు డబ్బాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు 75 వేల పంట రుణం బాకీ ఉందని, మూడు విడతలుగా ఎదురుచూస్తున్నా రుణమాఫీ కాలేదన్నారు. అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదని వాపోయింది. 75 వేల రుణమే మాఫీ చేయని ప్రభుత్వం రెండు లక్షల రుణం ఎక్కడ మాఫీ చేసిందో చూపెట్టాలని నిలదీశారు. తహసిల్దార్ కార్యాలయం ఎదుట మరో మహిళ: రోడ్డుపై ధర్నా విరమించిన బి ఆర్ ఎస్ శ్రేణులు తహసిల్దార్ కార్యాలయం వద్దకు పోగా అక్కడ హంసాన్పల్లి వసురం తండా కు చెందిన సక్కుబాయి తనకున్న లక్ష 20 వేల పంట రుణం మాఫీ కాలేదు అంటూ రోజుల తరబడి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదంటూ ధర్నాకు దిగింది. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిప్యూటీ తహసిల్దార్ నాగ వర్ధన్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువత విభాగం అధ్యక్షుడు తునుకులపల్లి సంతోష్ రావు, బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, కరెంటు రాజా గౌడ్, కోరబోయిన కాశీనాథ్, సొసైటీ చైర్మన్ మనోహర్, సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల పోరం మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు నెల్లి కిష్టయ్య, సందీప్, ఏడుపాయల డైరెక్టర్లు కొమ్ముల యాద గౌడ్, బాగా రెడ్డి, బి ఆర్ ఎస్ యువ నాయకులు సోమ నర్సింలు, దొడ్ల ఆంజనేయులు, ఆరే రవీందర్, సురేష్ గౌడ్, నర్సింలు, శ్రీనివాస్, మహేష్, బాబు, రాజా గౌడ్, సిద్ధిరాములు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఎంపీడీవో రామచంద్ర రావు**

వాస్తవ తెలంగాణ కోదాడ : గ్రామంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వం కల్పించే 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రామచందర్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో పథకం అమలు తీరుపై ఏర్పాటు చేసిన గ్రామ సభ సమావేశంలో వారు మాట్లాడారు. పని కావాల్సిన ప్రతి ఒక్కరు ఫీల్డ్ అసిస్టెంట్ దగ్గర తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం పలు సమస్యలను ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కూలీలకు కనీస కూలి 300 రూపాయలుగా నిర్ణయించిందని కొలతల ప్రకారం రోజు ఎనిమిది గంటలు పనిచేసి పెంచిన కూలి ధరలను పొందాలన్నారు. ఎవరైనా పని చేసి పొరపాటున డబ్బులు రాకుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి పాండు రంగన్న, సెక్రటరీ అమెదా, డిఆర్పీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల హర్షం కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి

కోదాడ వాస్తవ తెలంగాణ: గుడిబండలో గ్రామపంచాయతీ బిల్డింగు శిథిలావస్థకు చేరింది. పూర్తిగా చాలా ఇరుకైన గదులతో కూడుకొని ఉన్నది సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగినది ఈరోజు వర్ష%శీ% తో గ్రామపంచాయతీ రూములలో కూడా కంప్యూటర్స్ సోలార్ సిస్టం మిగతా పరికరాలు కూడా తడిసిపోతున్నవి. ఇవి చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తం పద్మావతి ఈ యొక్క బిల్డింగ్ పునర్నిర్మాణం కొరకు 20 లక్షల రూపాయలు మంజూరు చేసినారు కావున వారికి కోదాడ పీ ఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము



# కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చేరిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, వాస్తవ తెలంగాణ: రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని కోదాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు కోదాడ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం వద్ద రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలతో ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో గారికి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అందజేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దొంగ హామీలతో గద్దెనెక్కిందని మల్లయ్య యాదవ్ మండిపడ్డారు. రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రాథమిక సహకార సంఘాలతో పాటు అనేక బ్యాంకులలో సగం మందికి కూడా రుణమాఫీ కాలేదని రుణమాఫీ అమలు చేశామని చెప్పుకోవడం ఒక భోగసని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ మొత్తం చేశామని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలకు రైతుల ఆందోళనలు కనబడటం లేదా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేఎల్ఎన్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



కోదాడ, వాస్తవ తెలంగాణ: న్యాయవాది కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలంగాణ మున్సిపల్ కౌన్సిలర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కే ఎల్ ఎన్ ప్రసాద్ జన్మదిన వేడుకలు కోదాడ ఆయన స్వగృహం లో శ్రీనివాసనగర్లో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్లు పాల్గొని మాట్లాడుతూ కే ఎల్ ఎన్ ప్రసాద్ పేద ప్రజల పక్షపాతి అని ఎన్నో ఎన్నో ఏళ్లుగా సామాజిక సేవ కార్యక్రమంలో ముందుండి ప్రజల మన్ననలు పొందుతున్నారని అభినందించారు వారు భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని మంచి అష్టైశ్వర్యాలు పొందాలని ఆకాంక్షించారు అదేవిధంగా సినీ హీరో సుమన్ గారు వాట్సాప్ ద్వారా బర్త్డే శుభాకాంక్షలు తెలిపి బ్లెస్సింగ్స్ అందజేశారు అదేవిధంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు అంతేకాకుండా కోదాడ జడ్జి ఏ శ్యాంసుందర్ గారు కేఎల్ఎన్ ప్రసాద్ని అభినందించి స్వీట్ తినిపించి చాలా మంచి భావాలు ఉన్న వ్యక్తి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేగ శ్రీధర్ పాలడుగు నాగరాజు గంధం జానీ పలువురు కె ఎల్ ఎన్ సతీమణి కే విజయలక్ష్మి కే ఎల్ ఎన్ యువసేన మిత్రులు గౌడ సంఘాల ప్రతినిధులు అదేవిధంగా పలువురు న్యాయవాదులు పాల్గొని గజమాలతో శాలువాలతో సత్కరించారు కెఎల్ఎన్ యువసేన మిత్ర మండలి సభ్యులు కే శ్రవణ్ కుమార్ కే రాఘవ కే అరవింద్ సిహెచ్ ప్రసాదు, వీరయ్య, సత్తారు, గోపి , శివ,రంగా,హమీద్,మనోజు, పెద్ద ఎత్తున కేఎల్ఎన్ ప్రసాద్ అభిమానులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు పేదలకు అన్నదానం పండ్లు రొట్టె పాలు పంపిణీ చేశారు

# బోనమెత్తిన శిరీష పృథ్వీరాజ్



రామన్నపేట, వాస్తవ తెలంగాణ: రామన్నపేట మండల కేంద్రంలో ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలను స్థానిక మాజీ సర్పంచ్ గోదాసు.శిరీష పృథ్వీరాజ్ బోనంను వ్యాప ఆకులు పసుపు, కుంకుమలతో అలంకరించుకుని డప్పులతో ఊరేగింపుగా తీసుకువెళ్లి ముత్యాలమ్మ తల్లి కి నైవేద్యంగా సమర్పించి బోనాల ఉత్సవాలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రామన్నపేట పట్టణ ప్రజలను ఆర్థికంగా, సుఖ,సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో ఉంచాలని ముత్యాలమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న తహసిల్దార్ లాల్ బహుదూర్,మాజీ సర్పంచ్ ఆకవరపు మధు బాబు, మాజీ ఎంపీటీసీ సాల్వర్ అశోక్, మాజీ ఎంపీటీసీ ఉటుకూరి శోభ నర్సింహా, పంచాయతీ కార్యదర్శి కధీర్,పట్టణ ప్రముఖులు గోదాసు సుగ్రీవులు,జెల్ల వెంకటేశం, బందెల. రాములు,రామిని రమేష్,ఇతపుల రాజు, మిర్యాల మల్లేష్, కొమ్ము శేఖర్,లెంకల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794